

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 05 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


### సింగరేణి రెండవ దశ 240 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు

# వచ్చే నెలలో టెండర్లు

- 8 ఏరియాల్లో ప్లాంట్ల నిర్మాణం
- అక్టోబర్ నుంచి నిర్మాణాలు ప్రారంభించాలి
- సింగరేణి విద్యుత్ సమీక్ష సమావేశంలో సంస్థ సిఅండ్ఎండీ ఎన్. శ్రీధర్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 04 (మనంప్రతినిధి) :** సోలార్ విద్యుత్తు ఉత్పాదన రంగంలో విజయవంతంగా ముందుకు పోతున్న సింగరేణి సంస్థ రెండవ దశలో 240 మెగావాట్ల సామర్థ్యంతో ఎనిమిది ఏరియాల్లో ప్లాంట్లు నెలకొల్పడానికి రంగం సిద్ధం చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా 8 ఏరియాల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్లకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి వచ్చే నెలలో టెండర్లు పిలవాలని అక్టోబర్ నెల నుండి నిర్మాణాలు ప్రారంభించాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. శ్రీధర్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం నాడు నిర్వహించిన విద్యుత్ సమీక్ష సమావేశంలో ఆయన రెండవ దశ సోలార్ ప్లాంట్ల నిర్మాణంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి దశ 300 మెగావాట్ల ప్లాంట్లలో ఇంకా మిగిలిన 76 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను అక్టోబర్ కల్లా పూర్తి చేయాలని ఆదేశిస్తూ రెండవ దశలో చేపట్టనున్న 240 మెగావాట్ల ప్లాంట్లను వచ్చే ఏడాది అక్టోబర్ కల్లా నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించు కోవాలన్నారు. తద్వారా మొత్తం 540 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పాదనతో కంపెనీని నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా నిలపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**8 ఏరియాల్లో కొత్త ప్లాంట్లు ...**

.రెండో దశలో సోలార్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టడం కోసం సంస్థ డైరెక్టర్ (ఇ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు ఏరియాల వారిగా పర్యటించి ఏరియా జనరల్ మేనేజర్లతో కలిసి స్థలాలను ఎంపిక చేశారు.మందమర్రిలో 67.5 మెగావాట్ల ప్లాంట్, రామగుండం-3 ఏరియాలో 41 మెగావాట్ల ప్లాంట్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 37.5 మెగావాట్లు, సత్తుపల్లిలో తొలిసారిగా 32.5 మెగావాట్ల ప్లాంట్, శ్రీరాంపూర్ ఏరియాలో తొలిసారిగా 27.5 మెగావాట్ల ప్లాంట్, ఇల్లందులో 15 మెగావాట్ల ప్లాంట్, భూపాలపల్లి ఏరియాలో 10 మెగావాట్ల ప్లాంట్, రామగుండం-1 ఏరియాలో తొలిసారిగా 5 మెగావాట్ల ప్లాంట్ ను నెలకొల్పాలని నిర్ణయించారు. ఈ ప్లాంట్ల నిర్మాణం కోసం ఇప్పటికే విధివిధానాలను రూపొందిస్తుండగా తుది మెరుగులు దిద్దుతున్నారు. వచ్చే నెలలో దేశవ్యాప్తంగా టెండర్లను పిలిచి నిర్మాణ ఏజెన్సీలను ఖరారు చేయనున్నారు. ఇదే సమావేశంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.శ్రీధర్ థర్మల్ విద్యుత్ కేంద్రం పనితీరును కూడా సమీక్షించారు. ఇటీవలనే క్యాపిటల్ ఓవర్ హాలింగ్ జరుపుకున్న ఈ కేంద్రం తిరిగి అత్యుత్తమ స్థాయిలో విద్యుత్ ఉత్పాదన చేస్తూ మంచి పి.ఎల్.ఎఫ్. సాధించడానికి కృషి చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ప్లాంట్ ఆవరణలో పర్యావరణహిత నిర్మాణం ఎఫ్.జి.డి.నీ వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు తో పాటు, చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్ కుమార్ సుర్, థర్మల్ విద్యుత్ కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ బసివి రెడ్డి, చీఫ్ ఓ అండ్ ఎం జె.ఎన్. సింగ్, జీఎం సోలార్ జానకిరామ్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, జీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత పోరాట యోధుడు బోడేపూడికి అశ్రు నివాళి

### నేడు బోడేపూడి వర్ధంతి



ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు మరణించి నేటికి సరిగ్గా 26 ఏళ్ళు... సి.పి.ఎం. శాసనసభాపక్ష నేతగా, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా సి.పి.ఎం. జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, తెలంగాణా రైతాంగ సాయుధపోరాట యోధునిగా, ప్రజానాట్యమండలి బాధ్యులుగా వివిధ రకాల బాధ్యతలు నిర్వర్తించారు. అన్ని బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. జిల్లా ప్రజలందరూ ఆయనను ఆప్యాయంగా బోడేపూడి అని పిలుస్తారు. వైరా మండలం, గండగలపాడు గ్రామంలో సాధారణ పేద రైతు కుటుంబంలో కామ్రేడ్ బోడేపూడి జన్మించారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు ఆయన బాల్య దశలోనే సమాజ గమనాన్ని అధ్యయనం చేశారు. ఆనాడు నైజాం ప్రభుత్వం, రజాకారు సైన్యాలు సాగిస్తున్న దారుణ అకృత్యాలు ఋూ మారణకాండ ఆయనను ఆలోచింపచేశాయి. ఈ పాలనకు వ్యతిరేకంగా పనిచేయాలని అనుకొన్నాడు. ఆ సమయంలో మధిర ప్రాంతంలో ఉధృతంగా సాగుతున్న నైజాం వ్యతిరేక పోరాటం కూడా ఆయనను ఉత్తేజపరచింది. కామ్రేడ్ బోడేపూడి కొరియర్ బాధ్యతలు తీసుకొన్నారు. '' కొరియర్ '' బాధ్యత అత్యంత చాకచక్యంతో నిర్వహించవల్సిన బాధ్యత. సమాచార వ్యవస్థ నామమాత్రంగా కూడా అందుబాటులోలేని కాలంలో బయట సమాచారం అంతా సేకరించి దళాలకు, దళం మరియు పార్టీ యొక్కఆదేశాలు, ఆలోచనలు పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందించే పని ఎంతో నైపుణ్యంగా చేశారు. ఈ పని చేయటానికి ఆయన వారంలో 2 సార్లు వైరాకు 55 కి.మీ.ల దూరంలో వున్న కొత్తగూడెంకు, ఆ ప్రాంతంలోని అడవుల్లోకి మరో 10 ఋూ 15 కి.మీ.లు నడచి వెళ్ళి వచ్చేవారు. ఆ సమయంలోనే ఆయన నిర్ణయించుకొన్నాడు తన జీవితాన్ని విప్లవోద్యమానికి అంకితం చేయాలని. తదాది మరణించేవరకు ఆయన ప్రతి మాట, ఆలోచన, కదలిక, కార్యక్రమం పార్టీదీ, ప్రజలదే. విప్లవ జీవితం ప్రారంభంలోనే ఆయన తన సహచరులైన గరిడేపల్లి వెంకటేశ్వరరావు, 2లో..

# ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు : ఎస్పి డాక్టర్ వినీత్ జీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 4 (మనంప్రతినిధి):** ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫెరెన్సు హాలులో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి కొత్తగూడెం, భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారు ఎవరైనా సరే ఉపేక్షించకూడదని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, కొంతమంది వికలాంగులుగా మారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలియజేసారు. జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద సూచిక గుర్తులను ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్,రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎక్కువసార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టుబడిన వారి లైసెన్సు లను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల మేరకు ప్రగతి సాధించాలి

### ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష




**ఖమ్మం, ఆగస్టు 4(మనం బ్యూరో ):** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల మేరకు అన్ని కార్యక్రమాల్లో ప్రగతిని సాధించాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివో లు, తహశీల్దార్లు, ఇంజినీరింగ్ అధికారుల తో పోడు పట్టాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తెలంగాణ కు హరితహారం, జీవో 58, 59 అమలు, గొర్రెల అభివృద్ధి పథకం, బిసి బంధు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వంద శాతం ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 6509 పోడు పట్టా పాస్ బుక్కులు జారిచేసినట్లు, ఒకటి కంటే ఎక్కువ ప్యాచెస్ ఉన్నచోట సమస్యలు వస్తున్నట్లు, వీటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 66 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయగా, 47 చోట్ల పనులు ప్రారంభం అయినట్లు, మిగతా చోట్ల సమస్యలు పరిష్కరించి, పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రఘునాథపాలెం లో నిర్మాణంలో ఉన్న 2లో..

# అవిశ్రాంత పోరాట యోధుడు

(మొదటి పేజీ తరువాయి)

చింతలపూడి జగ్గయ్యలతో కల్సి ఆ ప్రాంతంలో పేదలను దోచుకొనే పద్ధతులైన జట్టీలకు, తవ్వనాగులుకు వ్యతిరేకంగా పోరాడారు. పాలేర్ల సంఘాలు పెట్టారు. పాలేర్లతో చేయిస్తున్న వెట్టికి వ్యతిరేకంగా పోరాడారు. జీతాలు పెంచాలని, పని గంటలు తగ్గించాలని పాలేర్లతో సమ్మెలు చేయించారు. వారిని చైతన్యపరచటానికి రాత్రి పాఠశాలలు నడిపారు. బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో అనారోగ్యం, ఆర్థిక బాధలు, కుటుంబ సమస్యలు, నిర్బంధాలు ఇవేవీ ఆయనను నిలువరించలేకపోయాయి. బాధ్యతలను సమర్ధవంతంగా, నిబద్ధతతో నిర్వర్తించే ఆయన అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు. జిల్లా కార్యదర్శిగా 12 సం.లు పనిచేశారు. కార్యదర్శిగా వున్నా, కార్యదర్శివర్గ సభ్యునిగా వున్నా జిల్లాలో అతివాద, మితవాద గ్రూపులు ఉద్యమాన్ని బలహీనం చేయాలని చేసే ప్రయత్నాలను నిరోధించటంలోనూ, పార్టీలో వచ్చే అన్యవర్గ ధోరణులు ఎదిరించటంలోనూ చిర్రావూరి, రావెళ్ళ, మంచికంటిలతో కల్సి బోడేపూడి చేసిన ప్రయత్నం అనన్య సామాన్యం. భద్రాచలం ప్రాంతంలో ఉగ్రవాదులు ఉనికి కోసం పాకులాడుతూ, గిరిజనులలో చైతన్యాన్ని కలిగించి పోరుబాట పట్టిస్తున్న బండారు చందర్రావు, బత్తుల భీష్మారావు, పులి రామయ్య, శ్యామల వెంకటరెడ్డి తదితరులను తమకు అడ్డుగా వున్నారని హత్య చేశారు. ఆ సమయంలో అక్కడి కార్యకర్తలలో మనోధైర్యాన్ని కలిగించి, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని నిలబెట్టారు. నడిపారు. శాసనసభ్యులుగా బోడేపూడి మధిర నియోజకవర్గానికి 3 పర్యాయాలు ఎన్నికైనారు. 12 సం.లు పనిచేశారు. అందులో 7 సం.లు శాసనసభాపక్ష నేతగా కూడా పనిచేశారు. మధిర నియోజకవర్గానికి ఆర్థిక పునాదిగా వున్న వ్యవసాయ రంగంపై, ప్రధాన సమస్యగా వున్న త్రాగునీటిపై కేంద్రీకరించి పనిచేశారు. వైరా ప్రాజెక్టు ఎన్.ఎస్.పి. ఆయకట్టు క్రింది చివరి భూముల రైతులు " బోడేపూడి ఎం.ఎల్.ఎ.గా ఎన్నికైనప్పటి నుండి మేము ఇళ్ళ వద్ద పడుకొంటున్నాము. ఇంతకు ముందు రాత్రి, పగలు కాలువల వెంట తిరిగినా పొలాలకు నీళ్ళు అందేవి కావు. ఆయన కృషి వల్ల మేమీరోజు హాయిగా నిద్రపోతున్నాం " అని చెప్పేవారు. రైతుల సుఖం కోసం, ఆనందంకోసం బోడేపూడి తాను విపరీతంగా కష్టపడేవారు. అది మధిరలో రాత్రనక ఋూ పగలనక కాల్వల వెంట తిరిగి, అధికారులను, సిబ్బందిని పరుగులెత్తించి నీళ్ళందించటమేకాదు, ఆనాడు ప్రకాశం జిల్లాలో ప్రత్తి రైతుల ఆత్మహత్యలన్నా, కాల్దరి కాల్పులన్నా, వరంగల్ పత్తి మార్కెట్యార్డు రైతు ఆందోళనలన్నా రాష్ట్రమంతటా ఎక్కడ రైతు సమస్యలుంటే అక్కడ ప్రత్యక్షమయ్యేవారు. రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షునిగా అది తన బాధ్యత అనేవారు. వీలైనంత మేరకు పరిష్కారానికి ప్రయత్నించేవారు. కాకపోతే రైతులను ఉద్యమోన్ముఖులను చేసేవారు. శాసనసభ్యులుగా తాను చేయకూడని పనులు కూడా చెయ్యాలని ఒత్తిడి వస్తే ఓపికగా వాళ్ళకు వివరించేవారు తప్ప, రాజీపడేవారు కాదు. ఒక సారి మధిర రిక్రియేషన్ క్లబ్బు అధికారులు మూసేయించారు. బోడేపూడి చెబితే నడవనిస్తారు చెప్పించాలని ఆ క్లబ్ సభ్యులు (మండలంలో రాజకీయంగా పట్టున్నవారు) వచ్చారు. వాళ్ళందరినీ కూర్చోబెట్టి మీరు రైతు బిడ్డలు. మీకు ఈ పని తగునా, కుటుంబం గురించీ, పిల్లల గురించి ఏమైనా ఆలోచిస్తున్నారా? అని వాళ్ళను సున్నితంగా మందలించి ఒప్పించి పంపారు. అది వారి కుటుంబ సభ్యులు ఋూ సన్నిహితులలో బోడేపూడి పట్ల గౌరవాన్ని మరింత ఇనుమడిరపజేసింది. ఒక పర్యాయం నియోజకవర్గ రహదారుల గురించి మాట్లాడాలి రమ్మని కబురుచేశారు. నేను, ఆనాటి డివిజన్ కార్యదర్శి వెంకటనర్సయ్య గారు వెళ్ళాము. మేము వెళ్ళే సరికి బాగా దగ్గుతున్నారు. జ్వరం ఉంది. దగ్గినపుడు కళ్ళెతో పాటు నోటివెంట నెత్తురు పడుతున్నది. అదిచూసి " తరువాత మాట్లాడదాము, మీ ఆరోగ్యం బాగాలేదు కదా! మేము వెళతాము " అన్నాము. మా మీద కస్సున లేచారు. " మీకు నా ఆరోగ్యం మీదున్న శ్రద్ధ నియోజకవర్గం మీద ఉంటే బాగుంటుంది. తరువాత ఎప్పుడు మాట్లాడేది, రేపటి నుండి అసెంబ్లీ వుంది. కుదరదు వెళదాం పదండి " అని మమ్ములను తీసుకొని పి.ఆర్.ఎస్.ఇ. కార్యాలయానికి వచ్చారు. అధికారులు " మీరేమిటండి ఆయనకు నెత్తురు పడుతున్నా కూడా తీసుకువచ్చారు " అని మమ్ములను దోషులను చేసి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి అంటే ఆయనకు అంత శ్రద్ధ ఉండేది. నియోజవకర్గంలో 2 ప్రధాన బ్రిడ్జిలకు శంఖుస్థాపన చేస్తూ " దీనికి ఛీఫ్ ఇంజినీర్ బోడేపూడి " అని ఆనాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి వ్యాఖ్యానించారు. అదేవిధంగా నియోజవకర్గంలో 103 గ్రామాలకు నీరందించే బోడేపూడి సుజల స్రవంతి ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి తీసిపోని పద్ధతుల్లో తన నియోజకవర్గానికి సేవలందించిన " బోడేపూడి " పేరు ఈ పథకానికి పెడుతున్నాము అని ప్రకటించారు. వారు ఆయన గురించి ఎంత చెప్పినా ఆయన మాత్రం నియోజకవర్గానికి ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ఈ ముఖ్యమంత్రి గారు, మంత్రులు సహకరించాలి అని నియోజవకర్గ సమస్యలు వివరించేవారు తప్ప, వారిని పొగిడేవారు కాదు. సి.పి.ఎం. శాసనసభాపక్ష నేతగా రాష్ట్ర సమస్యలను సభలో తనదైన శైలిలో ఆకట్టుకొనేలా వివరించేవారు. టి.డి.పి.ఋూకాంగ్రెస్ రెండు ప్రభుత్వాల కాలాల్లోనూ ఆయన సి.పి.ఎం. పక్ష నేతగా పనిచేశారు. ఈనాడున్నంత కాకపోయినా మైకులు పీకటం, అరుపులు, కేకలు, గోలలు ఆనాడు కూడా ఉండేవి. ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా చేయటంలో పాలకవర్గాలు సమన్వయంతో వ్యవహరించేవి. వారి దుర్బుద్ధిని ఎండగట్టి సభను ప్రజోపయోగ చట్టాలు రూపొందించే పనిలోకి తీసుకువచ్చేందుకు నైపుణ్యంగా వ్యవహరించేవారు. ప్రభుత్వరంగాలను ప్రైవేటీకరించే పనిలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆల్విన్ మూసివేత సందర్భంలో, మద్య నిషేధ ఉద్యమ సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడారు. పదిరికుప్పం, కారంచేడు తదితర దారుణ సంఘటనలు సభలో ఎండగట్టడంతోపాటు నేరస్తులను అరెస్టు చేయించటం, ఆయా ప్రాంతాలను సందర్శించి బాధితులను ఓదార్చటం, వారికి వెన్నుదన్నుగా ఉండటం మొదలగునవి ఆయన పనికి కొన్ని ఉదాహరణలు మాత్రమే. నిమ్స్ హాస్పిటల్లో వైద్యం జరుగుతున్నపుడు ప్రముఖ న్యాయవాది బోడేపూడి రాధా గారు, నేను పరామర్శించటానికి వెళ్ళాం. గదిలోకి వెళ్ళగానే " సుదర్శన్ నువ్వు యువకుడివి దేనికీ భయపడవద్దు, నిర్మాణానికి తప్ప " జాగ్రత్త అని పిడికిలి బిగించి చేయి ఊపుతూ చెప్పారు. అప్పుడు రాధా గారు హాస్పిటల్లో ఉండి కూడా నిర్మాణం ఎందుకండీ ప్రశాంతంగా ఉండండి అని నవ్వుతూ మందలించారు. ఆనాడు అట్లా ఎందుకన్నారో నాకర్థం కాలేదు. మధిర డివిజన్ కార్యదర్శి బాధ్యతలు చేపట్టాక తెల్సింది భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మాట్లాడారని. వ్యక్తికన్నా పార్టీ ముఖ్యం. వ్యక్తి పార్టీకి లోబడి ఉండాలి అనే నిర్మాణ సూత్రాన్ని నిత్యం కార్యకర్తలకు, ప్రజలకు చెపుతుండేవారు. శాసనసభ్యునిగా వివిధ అధికారిక (ప్రారంభోత్సవాలు ఋూ శంఖుస్థాపనలు) సభలలో నన్ను పార్టీ నిలబెట్టింది. మీరు ఓట్లేసి గెలిపించారు. మీకోసం నేను ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండాలి. నా చేతనైన మేరకు నియోజకవర్గ అభివృద్ధికి పనిచేయాలి. లేకుంటే నా పార్టీ ఒప్పుకోదు, మా నాయకుడు వెంకటనర్సయ్య ఒప్పుకోడు. వెంకటనర్సయ్య అంటే వ్యక్తిగా కాదు పార్టీ నాయకుడు (డివిజన్ కార్యదర్శి) కాబట్టి. అని మళ్ళీ పార్టీదే గొప్ప అని వివరించేవారు. 1945లో పార్టీ సభ్యుడైనప్పటి నుండి 1997లో మరణించే వరకు ఐదు దశాబ్దాల జీవితాన్ని ప్రజా సేవకు, విప్లవ సాధనకు అంకితం చేసిన బోడేపూడి ధన్యజీవి. సిద్ధాంతాన్ని, ఆచరణను మేళవించి పనిచేసిన ఆ అమరజీవి ఆశయాలను సాధించటానికి పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకత్వం అంకితభావంతో పనిచేయాలి. అదే ఆ విప్లవయోధునికి మనం అర్పించే నిజమైన నివాళి.

**– సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి.**

# ఇసుక మేట వేసిన పొలాలను పరిశీలించిన రాయల

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కూసుమంచి, ఆగస్టు 4 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. పెరికిసింగారం, జక్కెపల్లి, తుమ్మలతండా గ్రామంలో వరదలతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. వేలల్లో పెట్టిబడి పెట్టి పంట సాగు చేస్తే వరదలకుపొలాల్లో ఇసుక మేట వేసిందని రైతులు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ , వరదలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాగు ప్రక్కన ఇరువైపులా ఉన్న పొలాలు పంట నష్టంతో పాటు ఇసుక మేట వేయటం, పూర్తిగా మట్టి కొట్టుకుపోయి రాళ్ళు తేలాడం, రెండు పంటలు పండటానికి ఇబ్బందిగా ఉంటుంది, రైతుల మోటార్లు కోట్టుకుపోయాయి, అదేవిధంగా కరెంట్ స్తంభాలు 70 విరగడం, ఈవిధంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు, ఈనాటి వరకు కూడా అధికారులు అంచనా వేయడానికి రాలేదు,ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, పాలేరు అలుగు పక్కన నష్టం జరిగినా పొలాలను పరిశీలించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. సుమారు నాలుగు వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు.అధికారులు నామ మాత్రం లెక్కలు వేయకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.



# గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**వైరా రూరల్, ఆగష్టు 5(మనం న్యూస్):** పశువైద్యంలో కీలకపాత్ర పోషిస్తున్న గోపాల మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. గోపాలమిత్ర వ్యవస్థ లేనప్పుడు మూడు నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ ఆసుపత్రికి పశువులను తీసుకుని వెళ్లేవారు. దాని వల్ల ఆర్థికంగా రైతులు నష్టపోయేవారు. పశువులు అక్కడ నుండి నడుచుకుంటూ రావడం వల్ల ఇంటికి చేరే వరకు చూడు కూడా నిలవడం కష్టమయ్యేది. రైతులు హాస్పిటల్ కి గేదలను తీసుకు రావాలంటే ఇద్దరు మనుషులు పని చెడగొట్టుకొని ఉండేవారు. ఆ ఖర్చు లేకుండా రైతులు ముంగిటలోనే సేవలు అందిస్తున్న గోపాల మిత్రులు ఆర్థికంగా ఎదగలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1500 మంది గోపాల్ మిత్రలు 23 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. పశువర్ధక శాఖలో ద్వారా ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని రైతు ఇంటికి చేరవేస్తున్నారు. గొర్రెలకు నత్తల మందులు, గేదెలకు గాలికుంటు, గురక టీకాలు అనేక రకాలు టీకాలు వేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏడు సంవత్సరాల ఉచిత వైద్య సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 3500 నుండి 8500 వరకు వేతనం పెంచారు.

అనంతరం 8500 నుండి 11500 గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారు. నాటి నుండి నేటి వరకు నిధులు కొనసాగిస్తున్న సీనియర్ గోపాల మిత్రులు గల్లి గల్లి తిరుగుతూ ఉన్నారు. కొంతమంది దీర్ఘకాలకు వ్యాధులతో బాధపడుతూ టిఎస్ఎల్‌పి నిర్వహించిన టార్గెట్ ను చేయలేక అవస్థలు పడుతున్నారు. వేతనం రాకుండా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సీనియర్ గోపాల మిత్రులకు పశువర్ధక శాఖలో ఉన్న ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులలో భర్తీ చేసి మిగతా గోపాల మిత్రులు ఉద్యోగ భద్రత కల్పించి మాకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు. పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్రులే వెన్నెముక కాబట్టి తెలంగాణ ప్రభుత్వం వారి యందు దయవుంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# నిర్దేశిత లక్ష్యాల మేరకు

(మొదటి పేజీ తరువాయి)

స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ, సింగరేణి లో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 32.477 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యం కాగా, ఇప్పటికి 14 లక్షల ప్రగతి సాధించినట్లు ఆయన తెలిపారు. మొక్కలు డిస్ట్రిబ్యూషన్ రెండు రోజుల్లో, మొక్కలు నాటడం నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో బిపిఎల్ కుటుంబాలకు ఇంటి స్థలాల కొరకు 2895 ప్లాట్లకు గాను, 3928 దరఖాస్తులు వచ్చినట్లు, ఇప్పటికి

1100 లబ్దిదారుల జాబితా అందినట్లు, మిగతా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి, అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జీవో 58 క్రింద 17000 దరఖాస్తులు రాగా, 8000 దరఖాస్తుల విచారణ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జీవో 59 క్రింద రెండో విడత డిమాండ్ నోటీసులు జారీచేయాలని, జారీ చేసిన డిమాండ్ వసూలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. విఆర్ఏ లకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. జిల్లాలో పెండింగ్ సీఎంఆర్ బియ్యానికి సంబంధించి, మిల్లర్లు త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద రెండో విడతలో 140 యూనిట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు, వచ్చే 15 రోజుల్లోగా 520 యూనిట్లు పంపిణికి చర్యలు చేపట్టాలన్నారు. బిసి బంధు క్రింద వచ్చిన దరఖాస్తుల్లో స్క్రూటినీ పిదప అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జిల్లాలో సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కాలంలో కష్టపడి పనిచేస్తే అరెస్టులే మాకు బహుమానమా?

## అరెస్టయిన రెండో ఏఎన్ఎంల ఆవేదన



**కూసుమంచి, ఆగస్టు 4 ( మనం న్యూస్ ) :** కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి మా ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడిన మాకు, తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని, మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న తమను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా , జులై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఆ నోటిఫికేషన్ లో కూడా గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుదించారన్నారు. వాస్తవానికి ఇప్పుడు 40 మార్కులు వెయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం కుదించటమేందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటిఫికేషన్ రద్దు తో పాటు రెండవ ఏఎన్ఎం లందరినీ భేషరతుగా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను, తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం దారుణమైన విషయం అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను నిలపటానికి తమ ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడి పని చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం తమకు అరెస్టులను బహుమతిగా ఇవ్వడం బాధాకరమైన విషయం అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని, అధికారులు పోలీసులు బెదిరించిన భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో ఏఐటీయూసీ నాయకత్వం ఇచ్చే కార్యక్రమాలను విజయవంతం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టయినా ఏఎన్ఎం ను బేషరతుగా విడుదల చేయాలని వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తోట రామాంజనేయులు ప్రభుత్వానికి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహిళలని చూడకుండా రాత్రి తెల్లవారుజామున అరెస్ట్ చేయటం ఏమిటని ఆయన ఈ సందర్భంగా పోలీసులను ప్రశ్నించారు. ఇటువంటి చర్యలకు దిగితే రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏఎన్ఎం లో పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని ఆయన ఫోన్లో విలేకరులకు తెలియజేశారు. ఈరోజు అరెస్టు అయిన వారిలో ధనలక్ష్మి, శ్రీలత, అరుణ, సుహాసిని ఉన్నారు.

# పాతర్లపాడులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 4 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పాతర్లపాడు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ప్రసూన హాజరైనారు. తల్లుల సమావేశం లో సూపర్వైజర్ ప్రసూన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా బిడ్డకు ముర్రుపాలు అందించడం వలన వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఇతర ద్రవపదార్థాలు ఏమి ఇవ్వకూడదని ఆమె వివరించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనంగా ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వయస్సు నిండే వరకు తల్లిపాలు ఇస్తూనే ఉండాలని తల్లులకు అవగాహన కల్పించారు. డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే నినాదంతో గ్రామంలో మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఏఎన్ఎం సుగుణ, అంగన్వాడి టీచర్స్ నాగమణి, రమాదేవి,ఆశా వర్కర్లు, మంజుల, పద్మ , అంగన్వాడి ఆయాలు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామంలో జల బిందెల జాతర



**తిరుమలాయపాలెం, ఆగస్టు 4 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఇటీవల కాలంలో గౌడ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా బచ్చోడు గౌడ కులస్తుల సంఘ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తారీకు నుండి 6వ తారీకు గౌడ కుల సంఘస్తుల ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి జాతర జరుప నిశ్చయించినారు.ఇందులో భాగంగా శుక్రవారం నాడు గౌడ కుల సంఘస్తులు ఆధ్వర్యంలో జల బిందెల కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల పెద్దలు మాట్లాడుతూ... గౌడ కులస్థలో ప్రధానంగా పరిపాలించిన వారు గౌండ్లీలు క్రీస్తుశకం 12వ శతాబ్దంలో ప్రధానంగా పరిపాలించినారు. వారిలో ముఖ్యమైనటువంటి వారు.సర్వాయి పాపన్న గౌడ్ వీరు కర్ణాటక ప్రాంతాన్ని పరిపాలించారు. అనేక యుద్ధాలు చేసి గౌడ కులస్తుల ప్రతిష్టను లోకానికి తెలియజేసినారు తాడిచెట్టు గురించి పరిపాలించబడింది. అసలు చరిత్ర అనేది తాళపత్ర గ్రంధాల ద్వారానే రాయబడింది అన్నారు .ఇలా చెప్పుకుంటూ పోతే గౌడ కులస్తుల సంఘ చరిత్ర చాలానే ఉంది అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తుల సంఘ పెద్దలు గుణగంటి లింగ సైదులు, గోపగాని శ్రీశైలం , గుణ గంటి నారాయణ, గుణగంటి వెంకన్న ,వట్టికూటితిరుపతి దాస్, నర్సు బాయ్,ఎరుకలి మహేష్ ,పులి పలుపుల శ్రీరాములు,పులిపాలుపుల రమేష్, గోపగాని మధు, గోపగాని ఎలేందర్, ఎరుకలి గోవర్ధన్, పులిపలుపుల రాములు, ఎరుకలి సంజీవ, ఎరుకలి మల్లయ్య, బొల్లికొండ వెంకట్ , బొగ్గ రాములు ,గంధం నాగరాజు, జుజ్జూరు మల్లయ్య ,జుజ్జూరు లింగరాజు, గోపగాని వెంకన్న, పులి పలిపలుపుల కృష్ణ, అరవపల్లి సతీష్, గంధం ఉపేందర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి



**కూసుమంచి ,ఆగస్టు 4 ( మనం న్యూస్ ) :**కూసుమంచి ఎంపీడీవో గా రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మండలంలోని 41 జిపి ల కార్యదర్శిలు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న కరుణాకర్ రెడ్డి వైరాకు బదిలీ కాగా కొనిజర్ల లో పనిచేస్తున్న రమాదేవి కూసుమంచికి బదిలీపై వచ్చారు.

# గులోత్ చాంప్లికి నివాళులు అర్పించిన రామసహాయం మాధవీ రెడ్డి



**తిరుమలాయపాలెం ,ఆగస్టు 4 (మనం న్యూస్) :** జల్లేపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ చాంప్లి స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి శుక్రవారం దస దిన కర్మ కార్యక్రమంనకు హాజరు అయ్యి వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి ని తెలిపారు, మాధవీ రెడ్డి వెంట ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేకా ముత్తయ్య, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు పోట్ల కిరణ్, గుగులోత్ శంకర్, దారావత్ నాన్య తదితరులు ఉన్నారు

# షేక్ పాషాను పరామర్శించిన మాధవీ రెడ్డి

పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం హైధర్ సాయి పేట కు గ్రామానికి చెందిన షేక్ పాషా కొంత కాలం గా అనారోగ్యం తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి హైధర హైదర్ సాయి పేట వెళ్లి పాషాను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు, మాధవీ రెడ్డి వెంట ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు షేక్ ఖాదర్ మియా, భూక్యా శంకర్,కోమ్ము చిరంజీవి, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల టిబి సెల్ నాయకుడు ఊళ్ళోజు తిరుమలేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియా వేదికగా ప్రజా సమస్యలను వెలికి తీయండి

## సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు




**నేలకొండపల్లి, ఆగష్టు 4(మనం న్యూస్) :** సోషల్ మీడియాను వేదికగా చేసుకొని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలికి తీయాలని సిపిఐఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామస్థాయి సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేదలు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, చిన్న, సన్నకారు, మధ్యతరగతి, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి సోషల్ మీడియా ద్వారా సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు చేరవేయాలన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటిపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. తద్వారా వాటి పరిష్కారానికి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలను రూపొందించాలన్నారు. కొన్ని మతోన్మాద శక్తులు కులం పేరుతో మతం పేరుతో తప్పుడు సందేశాలను సోషల్ మీడియా వేదికగా ప్రసారం చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నాయన్నారు. ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అత్యంత హింసాత్మక ఘటనలను ఆలస్యంగానైన సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేలా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) నేలకొండపల్లి పట్టణ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు మారుతి కొండలరావు, శీలం అప్పారావు, పార్టీ పట్టణ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, వివిధ గ్రామాల సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ పూనమ్ చందర్ కు సన్మానం
### స్వాగతం పలికిన రేషన్ డీలర్లు

**బోనకల్, ఆగష్టు 4(మనం న్యూస్):** బోనకల్ మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన పునమ్ చందర్ కు మండలంలోని రేషన్ డీలర్ల సంఘం నాయకులు, మండల రేషన్ డీలర్లు స్వీట్లు తినిపించి స్వాగతాన్ని పలికినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్వేత రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సత్యనారాయణ మరియు గుగొలోత్ లక్ష్మణ్, బోనకల్ మండలం అధ్యక్షులు తోట లింగయ్య, సెక్రెటరీ నర్మద, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య మరియు తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ సుంకర రామారావు స్వీట్ తినిపించి ఆహ్వానాన్ని తెలియజేశారు వివిధ గ్రామాలకు రేషన్ డీలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు





## తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

**బోనకల్, ఆగష్టు 4(మనం న్యూస్):** బోనకల్ మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎం.పునమ్ చందర్ కు శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిదావర్ లక్ష్మణ్, తెలుగుదేశం మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, రైతు సంఘం నాయకులు నందమూరి సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు బానోతు శివల నాయక్, మండల నాయకులు తూము పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు మేలు
### ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి కుమారి

**మధిర,ఆగస్ట్4(మనం న్యూస్):** మధిర ప్రాజెక్టులోని మధిర -1సెక్టార్ నందు మధిర -15 అంగన్వాడీ కేంద్రంలోని తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధిర -15 సెంటర్ ఏరియా పరిధిలో ఇంటింటికి తిరుగుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. తల్లిపాలు వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పాటించాలని, డబ్బా పాలు ,పోత పాలు పట్టించడం వలన శిశువు ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూపర్వైజర్ జ్యోతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అంగన్వాడీ టీచర్స్ , అంగన్వాడి, ఆయాలు, హెల్త్ డిపార్ట్మెంట్ సిహెచ్ఓ అఖిల , ఏఎన్ఎం విజయ కుమారి , ఆశ, తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ఉత్తర్వులు కేంద్రానికి చెంపపెట్టు

**కారేపల్లి, ఆగస్టు4 (మనం న్యూస్);** రాహుల్ గాంధీ అనర్హత పై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కేంద్రానికి చెంపపెట్టు అని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాహుల్ గాంధీని ప్రత్యక్షంగా ఎదుర్కోలేని కేంద్ర ప్రభుత్వం వక్రమార్గంలో అడ్డుకోవాలని చూసినా దేశ అత్యున్నత న్యాయస్థానం అండగా నిలబడిందని అన్నారు. సుప్రీంకోర్టులో అనర్హతపై స్టే రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది తాత్కాలిక విజయమేనని, పూర్తిస్థాయిలో సుప్రీంకోర్టు రాహుల్ గాంధీకి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు త్వరలోనే ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో దేశ మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధమైన పాలన సాగించాలన్నారు.

## అర్హులైన దళితులందరికి దళిత బంధు ఇవ్వాలి: బిజెపి

**మధిర,ఆగస్ట్4(మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా దళిత బందును అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి వెంటనే ఇవ్వాలి అని మధిరలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి, ర్యాలీగా ఎంపీడీఓ ఆఫిసు వద్దకు వెళ్లి అక్కడ ధర్నా లో బీజేపీ నాయకులు కూర్చోవటం జరిగింది.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు,రాష్టంలో ముఖ్యమంత్రి కెసిఆర్, ఎన్నికలు వచ్చినా ప్రతిసారి, ఏదోఒకటి హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిసి అధికారాన్ని అనుభవిస్తూ దళితులను మోసం చేస్తున్న వైనాన్ని మనం చూస్తున్నాం అని అన్నారు.తెలంగాణ లో మొదటి ముఖ్యమంత్రి, దళితుడే అని,దళితులకు, ముడుఎకరాలు భూమి అని,ఆనాటినుండి నేటివరకు మోసం చేస్తు,ఇప్పుడు దళిత బందు పేరుతొ ఈ ముఖ్యమంత్రి కెసిఆర్,దళితులను మోసం చేస్తున్నాడు,ఇప్పటికైనా, రాష్టంలో ఉన్న దళితులందరికి, తక్షణమే దళిత బందు అమలు చేయండి అని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది.లేదంటే దళిత బందు అర్హులైన దళితులందరి ఇచ్చేదాకా భారతీయ జనతా పార్టీ, దళిత మోర్చా, అధ్యర్యంలో, దళితుల తరుపున పోరాటం చేస్తాం అని చరిత్ర లో దళిత ద్రోహిగా ముద్ర తొలిగి పోవాలంటే,కెసిఆర్ దళితులకు పూర్తి స్థాయిలో దళిత బందు వెంటనే ఇవ్వండి అని బీజేపీ నాయకులు, డిమాండ్ చేస్తున్నారు.కార్యక్రమం లోదళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,పట్టణ,మరియు మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు,జిల్లా నాయకులు కొప్పురావూరి రామయోగేశ్వరావు, మర్శకట్ల స్వర్ణకర్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు దోర్నాల రవీంద్ర,మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహనరావు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గరిడేపల్లి వేణు,యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము,మేడిద రమేష్, శ్రీకాంత్, సుమంత్, రవిచంద్ర, మార్కువా,నెల్సన్ కుమార్, అరవింద్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరు నూతన ఎంపీడీవోగా వేణుమాధవ్
### - బాధ్యతలు స్వీకరణ

**ఏన్కూరు, ఆగస్టు 4(మనం న్యూస్):** ఏన్కూరు మండల నూతన ఎంపీడీవోగా బి.వేణు మాధవ్ నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో జరిగిన ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వేణుమాధవ్ ఖమ్మం జిల్లా బోనకల్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఏన్కూరు వచ్చారు. కాగా ఏన్కూరు ఎంపీడీవో గా విధులు నిర్వహించిన బయ్యారపు అశోక్ ముదిగొండ మండలానికి బదిలీ అయ్యారు.





## తల్లిపాల వారోత్సవ వేడుకలు

**ఏన్కూరు, ఆగస్టు 4(మనం న్యూస్):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏన్కూరులో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్, ఐకెపి సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ, తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని జన్నారం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలి, గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాదినేని సుశీల, యంగల పద్మ, ముదిగొండ అరుణ, ఆశా వర్కర్ కాంపెల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయం మరిసిన ప్రభుత్వం.. : ధనసరి సూర్య

**గుండాల ఆగస్టు 4 (మనం న్యూస్):** గుండాల మండలంలో సీతక్క కుమారుడు ధనసరి సూర్యం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ముత్తాపురం , నరసాపురం, గుండాల, సాయినపల్లి గ్రామాలలోని వరద బాధితుల ఇళ్లల్లోకి వెళ్లి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రం కి చెందిన ఉష చిన్న దుకాణం పెట్టుకొని బతుకుతుంది. వరద బాధితులకు నా వంతు సహాయం అందించాలని లక్ష్యంతో గుండాల మండలం వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన సూర్యం కు వర్ధ బాధితులకు ఇవ్వాలని 5000 ఇచ్చి మానవత్వం సాటుకుంది. అనంతరం సూర్య మాట్లాడుతూ ..ప్రభుత్వాన్ని పాలించే వారికి నీలాంటి మంచి మనసుంటే వరద బాధితులకు సర్కారు సాయం అందించేదని అన్నారు. వర్ధ బాధితులు ఇళ్లతో పాటు వాళ్ల సాగు చేసిన భూముల్లో వండు పోయడం, వాళ్ల చాదుకున్న పశువులు, కోళ్ళు, మేకలు, బర్రెలు సైతం వాగుల్లో కొట్టుకుపోయి ఆ కుటుంబాలు సర్వం కోల్పోయే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్స్ పాల్గొన్నారు.



## ఎస్ఐ రాజ్ కుమార్ ను కలిసిన బిసి సంఘం నాయకులు

**బూర్గంపహాడ్, ఆగష్టు 4 (మనం న్యూస్) :** నూతన ఎస్ఐ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ బీసీ సంఘం జిల్లా నాయకులు. రాష్ట్రం అంతాట ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు గోదావరీ ఉగ్రరూపం దాల్చిన సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, బాధ్యత గా పనిచేసిన ఎస్ఐ రాజ్ కుమార్ ను సాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్, కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు దాసరి సాంభ, మండల నాయకులు ఆముదాల వెంకన్న పాల్గొన్నారు.



# తల్లీకొడుకుల హత్య మిస్టరీ వీడింది..

## పాత నేరస్తుడే రెండు హత్యలు చేసినట్లు నేరం అంగీకారం



**సత్తుపల్లి, ఆగస్టు 4(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులశమ్మ 70. రాయల సత్యనారాయణ 45 మానసిక వికలాంగుడు తల్లి కొడుకులు హత్య వీడింది. గత సోమవారం రాత్రి 12 గంటల సమయంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన దర్శనపు అనిల్ అలియాస్ మహేష్ తండ్రి వీరయ్య ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ గతంలో పలు దొంగతనాలు కేసులో ముద్దాయిగా ఉన్నాడు. పేకాట మద్యానికి అలవాటు పడి గత నెల 28వ తారీకు బేతుపల్లి గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాసరావు అనే వ్యక్తి దగ్గర సెల్ ఫోన్ తాకట్టుపెట్టి 3500 తీసుకొని సత్తుపల్లిలో ఆటో ను నడుపుతున్నాడు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో సత్తుపల్లి నుంచి రాయల తులశమ్మ సత్యనారాయణ నారాయణపురం గ్రామానికి వెళ్లాలని ఆటో కోసం ఎదురుచూస్తున్న తరుణంలో మహేష్ ఆటోను ఆపి నారాయణపురం వెళ్లాలి అని కిరాయికి 100 రూపాయలకు మాట్లాడుకుని తర్వాత కిరాణా కొట్టు దగ్గరికి వెళ్లి బియ్యం, నిత్యవసర సరుకులు కొని డబ్బులు షాపు యజమానికి ఇచ్చే సమయంలో తులశమ్మ దగ్గర 50 వేల రూపాయల 500 రూపాయల నోట్లు కట్ట చూశాడు. వాటిని కొట్టేయాలని ముందస్తు పథకం ప్రకారం గ్రామస్తులకు అనుమానం రాకుండా కాకర్లపల్లి రోడ్డు నారాయణపురం ఆటోలు వెళ్లే అడ్డ వద్దకు తీసుకెళ్లి నాకు కిరాయి గిట్టుబాటు అవటం లేదు నా వంద రూపాయలు నాకు ఇవ్వండి అని తీసుకొని ఆరోజు రాత్రి పథకం ప్రకారం 12 గంటల సమయంలో తన దొంగతనానికి ఎదురొచ్చిన వారిని చంపాలని దురుద్దేశం తో కొడవలి తీసుకొని తులశమ్మ ఇంటికి వెళ్ళగా డోర్లు దగ్గరికి వేసి గడియా వేయకుండా ఉండటాన్ని గమనించిన మహేష్ నెమ్మదిగా గదిలోకి వెళ్లి ట్రంకు పెట్టెలో ఉన్న 40.000 రూ దొంగిలిస్తున్న తరుణంలో ట్రంకు పెట్ట శబ్దం రావటంతో శబ్దం విన్న తులశమ్మ లైట్లు వేసింది. గమనించిన మహేష్ మంచం కింద చొరబడటంతో గమనించిన తులసమ్మ పక్క గదిలో నిద్రిస్తున్న సత్యనారాయణ ను లేపి ఇంటి పక్కన వారు పిలవమని కేకలు వేయడంతో ముందుగా పథకం ప్రకారం తెచ్చుకున్న కొడవలితో తలపై కొట్టాడు. స్పృహ కోల్పోయిన ఆమెను బోర్ల పడుకోబెట్టి చేతులు కాళ్లతో నొక్కి పట్టి కొడవలితో గొంతు కోసి చంపాడు, తల్లి హత్య చూసిన సత్యనారాయణ స్పృహ కోల్పోయి పడిపోవడంతో అతని చేతులు వెనక్కి పెట్టి వాటిపై కాలు వేసి కొడవలితో గొంతు కోసి చంపేశాడు. చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత ఆమె మెడలో ఉన్న నాన్తాడు తో బయటికి వెళ్లి టీ షర్టు మీద ఉన్న రక్తపు మరకలను కొడవలికి ఉన్న రక్తపు మరకలను శుభ్రం చేసుకొని పక్క బజార్లో ఉన్న తన ఇంటికి వెళ్లిపోయాడు, మరుసటి రోజు బేతపల్లి సెల్ ఫోన్ తాకట్టుపెట్టి నా షాపు వద్దకు వెళ్లి 3500 చెల్లించి సెల్ ఫోను తీసుకొని సత్తుపల్లి వచ్చి ఎస్బిఐ ఏడిపి బ్యాంకులో 36 వేల రూపాయలు డిపాజిట్ చేసి నారాయణపురంలో నుంచి పోలీసులు వెళ్లిపోయారని విషయం తెలుసుకున్న మహేష్ ఊరిలో ఏమీ తెలియని వాడిలా తిరుగుతూ ఆటో నడుపుతున్నాడు. గురువారం ఈ క్రమంలో హత్యకు ఉపయోగించిన బట్టలు కొడవలి ను దొంగిలించిన నాన్తాడును సత్తుపల్లిలో అమ్మి సొమ్ము చేసుకునే తరుణంలో బట్టలను బేతుపల్లి చెరువులో వేయాలని ఆటోలో బయలుదేరి సత్తుపల్లి వస్తున్న తరుణంలో వెహికల్ చెకింగ్ లో భాగంగా పట్టణ శివారులో ఆటోలో కొడవలిని గుర్తించిన పోలీసులు అదుపులోని తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. అరెస్టు చేసి నిందితుని వద్ద నుంచి తులశమ్మ మెడలో ఉన్న గొలుసు (నాన్తాడు) నిందితుడు వాడిన సెల్ ఫోన్ నడుపుతున్న ఆటోను అకౌంట్లో ఉన్న 36000 రూపాయలు అమౌంటును సీజ్ చేసి నిందితున్ని సత్తుపల్లి కోర్టులో హాజరిపరిచినట్లు స్థానిక ఏసీపి రామానుజనం, పట్టణ సీఐ జే మోహన్ బాబు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ స్థానిక ఏసిపి అభినందనలు తెలిపారు,....

## తహశ్లీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కట్రం స్వామి దొర



**దమ్మపేట, ఆగష్టు 4(మనం న్యూస్) :** దమ్మపేట తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్న ముజాహిద్‌ని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర శుక్రవారం కలిశారు. దమ్మపేట జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గురించి, 1458/1. 273/1. 884/1 నెంబర్లకు పట్టాదార్ పాసుబుక్కులు రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలను, డ్రిప్ తెచ్చుకోవాలన్నా పామాయిల్ మొక్కలు, బ్యాంక్ లోన్లు తెచ్చుకోవాలన్నా ఈ మూడు సర్వే నెంబర్లతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని తహశీల్దార్ దృష్టికి తీసు కొచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కట్నం స్వామి దొర దమ్మపేట అశ్వరావుపేట మండలాల అధ్యక్షులు ఎండి వలీపాషా నార్లపాటి శ్రీనివాసరావు టిడిపి సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం నాయుడు వీరస్వామి సొసైటీ డైరెక్టర్ కట్ట ఎర్రప్ప అంకుల్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల



**దమ్మపేట, ఆగష్టు 4(మనం న్యూస్) :** మండలంలోని ముష్టిబండ గ్రామ పెద్దలు కుకలకుంట డాబా వెంకటేశ్వరరావని, సత్యంని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. దమ్మపేట మండల సీనియర్ నాయకులు కుకలకుంట రమేష్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లో వైద్యం చేపించుకొని ఇంటికి వచ్చిన విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం పార్టీ యూత్ ప్రధానకార్యదర్శి కుకలకుంట కిషోర్ తాత, గ్రామ పెద్దలు కుకలకుంట సత్యం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## నూతన తహశీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట, ఆగష్టు 4(మనం న్యూస్) :** దమ్మపేట తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ముజాహీద్ ను ఎంపీపీ సోయం ప్రసాద్ మర్యాదపూర్వకగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మన్నెం అప్పారావు ,వైస్ ఎంపీపీ ధారా మల్లిఖార్జునరావు ,మండల ప్రధానకార్యదర్శి దొడ్డా రమేష్, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ ,దమ్మపేట గ్రామ శాఖ అధ్యక్షులు యార్లగడ్డ బాబు ,కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే ,మండల నాయకులు గుమ్మడపు విష్ణు వున్నారు.

## నూతన తహసీల్దార్ గా జగదీశ్వర్ ప్రసాద్



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 4 (మనం న్యూస్):** మండలానికి నూతన తహసీల్దారుగా డి.జగదీశ్వర్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వైరా నుంచి బదిలీపై అన్నపురెడ్డిపల్లి మండలానికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎం భద్రకాళి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి బదిలీ అయ్యారు.

## నీటి బురుగులో ప్రత్యక్షమైన ద్విచక్ర వాహనం







**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 04 (మనం న్యూస్ ):** అశ్వారావుపేట లో పామాయిల్ ఫ్యాక్టరీ వెనకమాల ఒక బుడుగులో ద్విచక్ర వాహనం అటుగా వెళ్తున్న రైతులు గుర్తించారు ఇది చక్ర వాహనం మీద ఎవరైనా ఆ మడుగులో పడి చిక్కుకున్నారా లేదా ఎవరైనా దొంగలు దొంగతనం చేసి పోలీసులకు దొరికిపోతామేమో దాన్ని ధ్వంసం చేసి మడుగులో పడేశారా ఈ ద్విచక్ర వాహనం నెంబర్ అక16ఆగ3238 గుర్తించారు అలాగే ఈ ద్విచక్ర వాహనంపై రెండు టీఎస్ చలనాలు ఉన్నట్టు గుర్తించారు అవి 2022 మే ఐదో తారీకు ఒక చలానా ఒకటి జనవరి 17 2023 దమ్మపేట మెయిన్ రోడ్డు మందలపల్లి లో ఉన్నట్టు గుర్తించారు అలాగే ఈ రైతులు గుర్తించిన ద్విచక్ర వాహనాన్ని వివరాలు వివరాలు తెలియాల్సి ఉంది.



## పూర్తిగా కాలిపోయిన గొర్రెల కాపరి ఇంటికి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక సాయం

**అశ్వారావుపేటటౌన్, ఆగష్టు 04(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలంలోని గుర్రాల చెరువు గ్రామం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గురువారం సంకుల సత్యం అనే గొర్రెల కాపరి పూరి గుడిసె దగ్ధం అయింది.సర్వం కోల్పోయిన బాధితులకు అదే గ్రామానికి చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు సంకురాత్రి సతీష్ ఆద్వర్యంలో పౌరసమాజం నుండి సేకరించిన రూ.25,400 లు నగదును,స్టీల్ షాపులు తరపున వంట సామాగ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ నేతృత్వం శుక్రవారం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్ ఉపాధ్యక్షులు సంకురాత్రి సతీష్ కంచర్ల సత్తిబాబు కోరుకొండ బుజ్జి వెంకన్న బాబు ఉత్తమ్ కుమార్ సంకరవి శేఖర్ జల్లిపల్లి అరవింద్ చిట్లూరి హరి సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన చేయూత



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 04 (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట మండలం గుర్రాల చెరువు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి సంకుల సత్యం అనే గొర్రెల కాపరి పూరి గుడిసె దగ్ధం కాగా సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో బాధితులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు కూరగాయలు 4 వేల రూపాయల నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇస్లావత్ వినోద్ కుమార్ దామర అయ్యప్ప( బాబి), లింగిశెట్టి కుమార్ స్వామి, పాలడుగుల రమేష్, మంగదొడ్డి సాయి, బద్దిరెడ్డి రాజేష్ మౌళి. తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

## శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడి – తెలంగాణలో 21 స్టేషన్లు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 4 (మనంప్రతినిధి) :** భారతీయ రైల్వేల ఆధునీకరణ దిశలో భారత ప్రభుత్వ యొక్క నూతన భారతదేశం దిశగా ప్రభుత్వ దృక్పథాన్ని సాకారం చేయడంలో వేగంగా ముందుకు సాగుతున్నాయని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) స్టేషన్ లో.....భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ కు సంబంధించి ఇప్పటికే ఆధునీకరణ పనులు జరిగాయని, త్వరలో 563.73 లక్షల రూపాయల వ్యయంతో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన జరగనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ప్లాట్ ఫామ్ మీద అదనపు కవరేజీ, టాయిలెట్ల ఆధునీకరణ, నూతన టాయిలెట్ల నిర్మాణం, వెయిటింగ్ హాల్ ఆధునీకరణ, స్టేషన్ ఆవరణ సుందరీకరణ, ప్రయాణికులకు అనుకూలంగా సూచికలు, లిఫ్టులు ఎస్కలేటర్, టెలికాం సేవలు తదితర అంశాలలో భద్రాచలం రోడ్డు స్టేషన్లో ఆధునీకరణ పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు. రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయి స్థాపనలుగా తీర్చిదిద్దే పనులు దేశవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయని, ఈ ప్రయత్నాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 6 న దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పథకంలో రూపొందించిబడిన ప్రణాళిక ప్రకారం సౌకర్యాలలో అనవసర నిర్మాణాలను తొలగించడం ద్వారా రైల్వే స్టేషన్లకు సాఫీగా యాక్సెస్, మెరుగైన లైటింగ్, మెరుగైన సర్క్యులేటింగ్ ప్రాంతం, అప్గ్రేడ్ చేసిన పార్కింగ్ స్థలం, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం ద్వారా పర్యావరణ అనుకూల వంటి సదుపాయాలు స్టేషన్ డిజైన్ లాంటి మొదలైనవి ఉన్నాయని



రాకేష్ తెలిపారు. ' స్టేషన్లను 'సిటీ సెంటర్స్'గా అభివృద్ధి చేయడం' నగరం యొక్క రెండు వైపుల ఏకీకరణ' స్టేషన్ భవనాల అభివృద్ధి/పునరాభివృద్ధి' చక్కగా రూపొందించబడిన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు' చక్కగా రూపొందించబడిన ట్రాఫిక్ సర్క్యులేషన్ మరియు ఇంటర్–మోడల్ ఇంటిగ్రేషన్' ప్రయాణీకుల మార్గదర్శకత్వం కోసం ఏకరీతి మరియు చక్కగా రూపొందించబడిన సంకేతాలు' మాస్టర్ ప్లాన్లలో తగిన ఆస్తి అభివృద్ధిని అందించడం' ల్యాండ్స్కేపింగ్, స్థానిక కళ మరియు సంస్కృతిఈ సందర్భంగా శుక్రవారం రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, జోన్ పరిధిలో చేపట్టనున్న అమృత్ భారత్ స్టేషన్లు రైలు వినియోగదారులకు నూతన అనుభూతిని అందిస్తాయని అన్నారు. ఆధునిక ఆర్కిటెక్చర్ మరియు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేయబడిన ఈ స్టేషన్లు దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి సారించి నగర–కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. ఈ స్టేషన్ల అభివృద్ధి ప్రాధాన్యత కింద చేపట్టి ఈ పనులు చేపట్టి ప్రతి దశను సకాలంలో పూర్తి చేయడానికి నిశితంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు .

# మట్టిలో మాణిక్యం వంశీ కిరణ్

## ఎంబిబిఎస్ చదవాలంటే ఆర్థిక ఇబ్బందులు : చదువుల బిడ్డకు సాయం చేయరూ..



**బూర్గంపహాడ్, ఆగస్టు 4 ( మనం న్యూస్ ) :** రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కు టుంబం వారిది. వారి రెక్కల కష్టంపైనే కొడుకు ని కష్టపడి చదివించారు ఆ తల్లిదండ్రులు. చిన్ననాటి నుంచి చదువులో అత్యంత ప్రతిభ కనబర్చి ముందడుగు వేస్తూ పాఠశాల, కళాశాలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తూ చదువు పట్ల తనకున్న ఆసక్తి తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని సంకల్పంతో ఎంబిబిఎస్ సీటు సాధించాడు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీలోని గాంధీనగర్ కాలనీకి చెందిన ఆదూరి నారాయణ తల్లి రాణి వృత్తి రీత్యా కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు . వంశి కిరణ్ ప్రతిభ కలిగి ఉన్నప్పటికీ భవిష్యత్ విద్యనభ్యసించేందుకు ప్రస్తుతం ఆ విద్యార్థినికి పేదరికం అడ్డంకిగా మారింది. వంశి కిరణ్ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్నపురెడ్డిపల్లి గురుకుల పాఠశాలలో తన విద్యను అభ్యసించాడు. గురుకుల పాఠశాలలో చదువుతూ పాఠశాల కి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చాడు.నీట్ ఆల్ ఇండియా ర్యాంక్ 15000 స్టేట్ ర్యాంకు550 సాధించాడు. ఎంబిబిఎస్ యుజి వైద్య కళాశాల 2023 లో సెప్టెంబర్ లో జాయిన్ కావలసి ఉంది. కళాశాల ఫీజు సంవత్సరానికి 2.5 లక్షలు అవుతుంది. మిగిలిన నాలుగు సంవత్సరాలు 1.7 లక్షలు అవసరం పడుతూనే ఉంది. తల్లిదండ్రులు కష్టపడి కూలి చేస్తే వచ్చే డబ్బులతోనే కుటుంబం గడిచే పరిస్థితి. తన ఆర్థిక పరిస్థితి చదువుకు ఆటంకం కలిగిందని వంశి కిరణ్ ఆవేదన చెందుతున్నాడు. తనకు చదువుల తల్లి అనుగ్రహం లభించిన, లక్ష్మీదేవి కటాక్షం లేదని తాను చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకున్న తర్వాత నాలాంటి పేద విద్యార్థులకు ఎంతో కొంత ఆసరాగా ఉంటానని అంటున్నాడు. తన చదువుకు దాతల సహకారం చాలా అవసరమని అందుకు కొందరైన ముందుకు వచ్చి తనకు చదువుకునే అవకాశం కల్పించాలని వంశీ కిరణ్ కోరుతున్నాడు. ఎవరైనా దాతలు ఉంటే ఫోన్ పే నెంబర్ 7702049442, ఎకౌంట్ నెంబర్ 39675785583 ఐఎఫ్ఎస్సి కోడ్ 0020796 కి సాయం చేయాలని వంశి కిరణ్ కోరుతున్నారు.

# రైతు బాంధవుడు కేసీఆర్..: రావుల



**కరకగూడెం ఆగస్టు 4 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పార్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు రేగ కాంతారావు,ఆదేశాల మేరకు.బిఆర్ఎస్ పార్టి కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య ,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో రఘునాథపాలెం గ్రామపంచాయతీ లో కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు.రైతు బాంధవుడుగా పేరుగాంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా చరిత్ర లో స్థిరస్థాయిగా నిలిచారు, రైతు లక్ష రుణమాఫీ పథకానికి రైతులకు ఆర్థిక భారం నుండి విముక్తి లభిస్తుందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో కూడా మళ్ళీ కెసిఆర్దే గెలుపు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్పోలేబోయిన వెంకటేశ్వర్లు పులి రామూర్తి తంతానపల్లి సత్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టీమల్ల ప్రవీణ్ కుమార్ పులి సమ్మయ్య నర్సింగ్ లింగయ్య నిరంజన్ కావేరి శ్రీను జాడి రవి యమంకి ప్రభాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు..

# కొత్తగూడెం ఏరియాలోని జీకేఓసిని సందర్శించిన జీఎం (క్వాలిటీ)



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 4 (మనంప్రతినిధి):** జీఎం (క్వాలిటీ) కేజీఎం రీజియన్ ఆర్ నారాయణ రావు జీకేఓసిని సందర్శించారు. ముందుగా జీకే ఓసి వ్యూ పాయింట్ నుండి జీకే ఓసి బొగ్గు ఉత్పత్తిని రవాణా సాగుతున్న తీరును పరిశీలించారు. మరియు జీకే ఓ సి మేనేజర్ వి శ్రీనివాస్ ను బొగ్గు ఉత్పత్తి నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. జీకేఓసి ఎక్స్టెన్షన్ వికేఓసి ప్రారంభించడానికి కావాల్సిన ఆవశ్యకతను దాని పురోగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జీఎం (క్వాలిటీ) కేజీఎం రీజియన్ ఆర్. నారాయణ రావు వారితో పాటు జీకే ఓ సి మేనేజర్ వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ సంతోష్ ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 4 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సంతోష్ కుమార్ ను బి ఆర్ ఎస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు . బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్టి వెంకటేశ్వరరావు, ఎంపీపీ భూక్యా సోన, ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచులు తాటి పద్మ, బలరాం నాయక్, కోరం చంద్రశేఖర్, ప్రశాంత్, మైనార్టీ అధ్యక్షులు ఎగ్బాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బరపటి ప్రసాద్, జీజు సత్యనారాయణ, లావుడియా పూర్ణ, కనకరాజు, రవి, చిన్న, బోడ రాములు, కొంపల్లి వెంకన్న, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో కేసిఆర్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 4 (మనంప్రతినిధి) :** జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం రెండు దశాబ్దాలకు పైగా పని చేస్తున్న టియూడబ్లూజే (టీజేఎఫ్) రాష్ట్ర కార్యాలయం (తెలంగాణ జర్నలిస్ట్ భవన్)కు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేసిన నేపథ్యంలో, స్థల కేటాయింపు జరపడానికి ప్రధాన కారణమైన సీఎం కేసీఆర్, మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చిత్రపటాలకు టియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్ అధ్యకతన జిల్లా అధ్యక్షులు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కల్లోజీ మాట్లాడుతూ, జిల్లా కార్యవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైద్రాబాద్ ఉప్పల్ బగాయత్ లో యూనియన్ భవనం కోసం 2 వేల గజాల స్థలాన్ని కేటాయించటం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, రాష్ట్ర ఐ జె యూ సభ్యులు చంద్ర నరసింహరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ సబ్బతి శివమూర్తి యూనియన్ బాధ్యులు, యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్–3లో ఉచిత శిక్షణ

## –మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 4 (మనంప్రతినిధి) :** 2023 లో గ్రూప్–3 ఉద్యోగ పరీక్షలకు ధరఖాస్తు చేసుకున్న మైనారిటీలకు, మైనారిటీ సంక్షేమశాఖ హైదరాబాద్ వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణ 60 రోజుల పాటు అందించటం జరుగుతుందని, ఈ యొక్క ఉచిత శిక్షణను పొందేందుకుగాను ఈ నెల 6వ తేదీ లోపు తమ వివరాలను గూగుల్ ఫారం ద్వారా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి అని అన్నారు. గూగుల్ ఫారం పొందేందుకు గాను 8520860785 అనే నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సిలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇల్లందులో తొలిమెట్టు ఉపాధ్యాయుల శిక్షణ

### జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ హాజరు

**ఇల్లందు, ఆగస్టు 04 (మనం న్యూస్)**: ఇల్లందు లో కరెంట్ ఆఫీస్ ఏరియా సుభాష్ నగర్ హై స్కూల్ లో శుక్రవారం తొలిమెట్టు శిక్షణలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ పిల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షతన లాంఛనంగా ప్రారంభించారు. ఇదే తరుణంలో శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ. జిల్లా కోఆర్డినేటర్ నాగ రాజశేఖర్. శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ సోమశేఖర శర్మ మనం పత్రికతో మాట్లాడుతూ విద్యార్థులకు తేలికవైన పదజాలాలతో విద్యా బోధన చేయాలని చేసేటువంటి తొలిమెట్టు కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభ్యాసన కార్యక్రమాన్ని చాలా చక్కగాఉపయోగించుకుంటున్నారని శిక్షణా తరగతులలో ఉపాధ్యాయులలో నైపుణ్యతను మెరుగుపరుస్తూ విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి ఉపయోగపడుతుందని వారు వివరించారు అనంతరం మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాన్ని డిఇఓ సోమశేఖర శర్మ భోజనం చేసి వంట విధానం కూడా బాగుంది ఇలానే ఉండాలి అని వారు తెలిపారు. ఇల్లందు లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని సందర్శించి సందేశ మిచ్చారు. డిఇఓ సోమశేఖరశర్మ మాట్లాడుతూ ఈ శిక్షణ పిల్లలదాకా చేరి వారికి ఉపయోగపడాలని కోరారు. ప్రతి రోజు పిల్లలకోసం వారి సామర్థ్యాల సాధనకోసం కృషిచేయాలని కోరారు. పాఠశాల సమయంలో చరవాణి (సెల్ ఫోన్) వాడకూడదని ప్రతి రోజు నేర్పిన విషయాలను డ్రిల్లింగ్ చేయించాలని ఎక్కాలు నేర్పించాలని ప్రతీ విద్యార్థికి రోజుకు ఆంగ్లంలో 5 పదాలు 5 వాక్యాలు తెలుగులో 40 పద్యాలు నేర్పించాలని వారు తెలిపారు. భాషా సామర్థ్యాలలో విద్యార్థులు వెనుకబడకుండా చూడాలని తొలిమెట్టు శిక్షణ లో నేర్పిన





విషయాల అమలుపై నిరంతర పరిశీలన ఉంటుందని. సమయపాలన పాటిస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి అందరు కృషి చేయాలని కోరారు. కోఆర్డినేటర్ నాగరాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు 15 మాడ్యూల్స్ పంపిణీ చేసామని వాటిలోని అంశాలను చదివి ఉపయోగించు కోవాలన్నారు. పిల్లలకు వర్క్ బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ తొలిమెట్టు లో పిల్లలందరూ వారి తరగతికి తగినట్లు సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణకు బోధకులుగా నాగులస్వామి కిరణ్ వ్యవహరించారు. శిక్షణా కార్యక్రమంలో యంఇఓ శ్రీనివాసరావు నోడల్ ఆఫీసర్ టివిఆర్ యన్ స్వామి కాంప్లెక్స్ హెచ్ యంలు నాగేశ్వర్రావు లాలు మరియు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.....

# ఆర్టీసినీ ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతరార్థం ఏమిటో?

- టీపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్
- ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కేసీఆర్ ఆడుతున్న డ్రామా

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 4 (మనంప్రతినిధి)**: సిఎం కేసీఆర్ ఉన్న ఫళంగా ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతరార్థం ఏమిటో? ఆర్టీసి సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కేసీఆర్ ఆడుతున్న డ్రామా ప్రజలంతా గమనిస్తున్నారని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం కొత్తగూడెం రైటర్ బస్తిలో గల



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ₹ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఉన్నట్టు ఉండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసి నీ ప్రభుత్వంలో విలీనం చేస్తానడం, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆడుతున్న డ్రామాలు, ఆర్టీసి వారు రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు మయ మాటలు చెప్పి విలీనం చేస్తున్నారని ఎడవల్లి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎప్పుడో ఆర్టీసిని, ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎప్పటినుండో చెప్పుకుంటూ వస్తూనే ఉందని, ఈ రకంగా చూసుకుంటే నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్మికుల, కర్షకుల పక్షాన పోరాటం చేసే పార్టీ,ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు లేవని, ఎడు లక్షల కోట్ల అప్పులు తెలంగాణ ప్రజలపై భారం మోపిందని, అందుకే హడవుడి చేసి ఆర్టీసీని విలీనం చేస్తోందని విమర్శించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు 2లక్షల రుణ మాఫీ చేస్తామని మ్యాన్ ఫెస్ట్ లో ప్రకటించిందని, వరంగల్ సభలో రాహుల్ గాంధీ హామీనిచ్చారని తెలిపారు. దానికి ప్రతిగా కేసీఆర్ మీము రైతు రుణ మాఫీ చేస్తామని పనికి మలిన హామీలు ఇస్తున్నాడని విమర్శించారు . తొమ్మిదిన్నర సంత్సరకాలంగా లేనిది, ఉన్నట్లుండి ఎన్నికల సమయం చూసుకుని చెప్తున్నాడని, దీనిలో కూడా నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు . ఎడు లక్షల కోట్ల అప్పు పెట్టుకొని కొకాపేట భూములు అమ్మడం, మద్యం పాలసీల సమయం కాక ముందే వాటిని తేర పైకి తేవడం, ఎన్నికల స్టంట్ గా భావించ వచ్చుని విమర్శించారు . పోడు భూముల పట్టాలు కొంత మందికి ఇస్తే కొంత మందికి ఇవ్వలేదని, ఇది కూడా బోగస్ అని, ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని మాయ మాటలు చెప్పినా, కాంగ్రెస్ గెలుపు అపడం కెసిఆర్ తరం కాదని ఎడవల్లి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి తదితరులు పాల్గొన్నారు.

# చిరుమల్ల పంచాయతీలో ఆయుర్వేదిక్ వైద్య శిబిరం..

**కరకగూడెం ఆగస్టు 4 (మనం న్యూస్)**: ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారి. కుమారస్వామి, అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం చిరుమల్ల, గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సుమారు 60 రోగులను పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పూసుకుంటలో ఘనంగా స్వచ్ఛ శుక్రవారం

**దమ్మపేట, ఆగష్టు 4(మనం న్యూస్)** : మండలంలోని గిరిజన గ్రామమైన కుంటలో ఎంపీ ఓ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు స్వచ్ఛ శుక్రవారం లో భాగంగా పారిశుద్ధ్య పనులు, మరియు ఇంటిఇంటి కి తిరిగి పారిశుద్ధ్య పనులు పరిశీలించుట జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఓ రామారావు మాట్లాడుతూ



గ్రామంలోని ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలని తద్వారా దోమలు నివారించుకోవచ్చని రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

# రైతు పాలిట దేవుడు కేసీఆర్

### బిర్ఎస్ మండల నాయకులు

**బూర్గంపాహడ్చ ఆగస్టు 4 (మనంన్యూస్)** : బూర్గంపాహడ్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసీన మండల నాయకులు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల సతీష్, సారపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు మాట్లాడుతూ.భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఅర్ కే దక్కిందన్నారు. రైతుల కి వెన్నుఎముక లాంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి పోతారు, రైతు లక్ష రుణమాఫీ పథకానికి రైతులకు



ఆర్థిక భారం నుండి విముక్తి లభిస్తుందని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు బిసి కుల వృత్తి దారులకు లక్ష రూపాయల పథకం మైనార్టీ లకు లక్ష రూపాయల సాయం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా లో తప్ప అని వారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా మళ్ళీ బిర్ఎస్ పార్టీ దే అఖండ విజయం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మేకల నరసింహారావు మేకల సతీష్ చట్టు ఆంజనేయులు సాయి సారథి ప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.

**ఇల్లందు ఆగస్టు 04 (మనం న్యూస్)**: ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని



నిర్వహించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలని 30 పడకల ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రి గా రూపాంతరం చెందుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయడంలోఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కృషి ఎనలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వర్ రావు, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ, అబ్దుల్ నబి, పర్రె శీను, ఎస్కే పాషా , ఎండి యాకూబ్, వసంతరావు, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జ్ గిన్నారపు రాజేష్, ప్రచార కార్యదర్శి రఘువరపు రాకేష్, రాచపల్లి శీను, గోపగాని రాజు, ఇల్లందు పట్టణ యూత్ అధ్యక్షుడు మెరుగు కార్తీక్, యువజన నాయకులు పాలడు రాజశేఖర్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు గంద్రతి చంద్రావతి బుప్పి భాగ్యలక్ష్మి , భవాని, మదర్ బీ ఇంద్ర నగర్ వార్డ్ నెంబర్ నీలం రాజశేఖర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పూదూరు లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.